నాలుగేళ్ల చిన్నారికి స్క్రబ్ టైఫస్

ప్రజాశక్తి-గజపతినగరం

బొండపల్లి మండలం మరువాడ గ్రామానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి నీలం కాన్వీప్రియా స్క్రబ్‌టైఫస్ సోకింది. మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆ చిన్నారిని వైద్య పరీక్షలు కోసం గజపతినరంలోని ఏరియా ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఆ చిన్నారికి స్క్రబ్‌టైఫస్ టెస్ట్ చేశారు. ఆ రిపోర్టులో పాజిటివ్ వచ్చింది. ర్యాపిడ్ టెస్ట్, ఎలీసా టెస్టులో కూడా పాజిటివ్ వచ్చిందని చిన్నారి తండ్రి నాగరాజు తెలిపారు. ఏరియా ఆస్పత్రి వైద్యాధికారి ప్రవీణ్ తెలిపారు. దీంతో అధికారులు మరువాడ గ్రామంలో క్లోరినేషన్ చేశారు.

వైద్య విద్యపై కూటమి కుట్ర

- వైసిపి ఆధ్వర్యాన నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు
- సంతకాల ప్రతులు జిల్లా కేంద్రానికి తరలింపు
- 18న గవర్నర్‌కు అందజేత : ప్రతిపక్ష నేత బొత్స

ప్రజాశక్తి - చీపురుపల్లి

పేద విద్యార్థులకు అందించే ప్రభుత్వ వైద్య విద్యపై కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జిల్లాలోని నియోజకవర్గాల్లో ఇటీవల చేపట్టిన కోటి సంతకాల సేకరణనకు సంబంధించిన ప్రతులతో బుధవారం ఆయా నియోజకవర్గాల నాయకులతో కలిసి ర్యాలీలుగా విజయనగరం చేరుకున్నారు. అంతకుముందు నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు న్విహించారు. చీపురుపల్లి మూడు రోడ్ల కూడలిలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి బెల్లాన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి 50వేల సంతకాలను సేకరించామన్నారు. అనంతరం బైక్ ర్యాలీని బొత్స సందీప్ నాయుడు, బొత్స అనూషలతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి కార్యదర్శి కెవివి సూర్యనారాయణ రాజు, నాలుగు మండలాలకు చెందిన వైసిపి నాయకులు వల్లిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల విశ్వేశ్వరరావు, కోట్ల విశ్వేశ్వరరావు, తాటి వేణు, బూర్లె నరేష్, బెల్లాన వంశీకృష్ణ, పొట్నూరు సన్యాసినాయుడు, మంగళగిరి సుధారాణి పాల్గొన్నారు.

బొబ్బిలి : మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ పత్రాలకు శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు చేసి మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ కాకుండా చేసే మంచి బుద్ధిని చంద్రబాబుకు ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో జరిగిన కోటి సంతకాలు సేకరణ పత్రాలతో భారీ ర్యాలీ చేపట్టారు. వైసిపి సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రతులను జెండా ఊపి కారులు, బైక్ల ర్యాలీతో జిల్లా కార్యాలయం వద్దకి పంపించారు. ఈ సందర్భంగా రామతీర్థం రామస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో 67,059 సంతకాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు నెక్కల నాయుడుబాబు,

గజపతినగరంలో సంతకాల ప్రతులను ప్రదర్శిస్తున్న వైసిపి నాయకులు

నాలుగు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు గదల సన్యాసినాయుడు, ఉప్పాడ

చీపురుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీఎంపి బెల్లాన, బొత్ససందీప్, అనూష తదితరులు

సూర్యనారాయణ రెడ్డి, పతివాడ అప్పలనాయుడు, పిన్నింటి తమ్మునాయుడు, ఎంపిపి అంబళ్ల సుధారాణి, యువజన అధ్యక్షులు బడ్డుకొండ ప్రదీప్ నాయుడు, రాష్ట్ర ఐటి వింగ్ జోనల్ ఇంచార్జ్ బడ్డుకొండ మణిదీప్ నాయుడు, నాయకులు చిక్కాల సాంబ శివరావు, రేగాన శ్రీనివాసరావు, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దన్, పతివాడ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: విద్య, వైద్యాన్ని ప్రైవేటీకరణ చేస్తే ఊరుకునేది లేదని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం పట్టణంలో దేవి కూడలిలో వైద్య విద్య ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాం: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నుంచి వైసిపి కార్యాలయం వరకూ సమన్వయకర్త తలే రాజేష్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, నాలుగు మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం : ఆర్టీసి కాంప్లెక్సు సమీపంలో వైసిపి ఆధ్వర్యాన సేకరించిన సంతకాల సేకరణ ప్రతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మాట్లాడారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేసే వరకు పోరాడుతా మన్నారు. అనంతరం అక్కడి నుంచి బైక్ ర్యాలీగా విజయనగరం లోని పార్టీ కార్యాలయానికి చేరుకొని సంతకాల ప్రతులను అప్పగించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు, గార తవుడు, బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : వైసిపి హయాంలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 55వేల సంతకాల పత్రాలతో పైడితల్లి అమ్మవారి దేవస్థానంలో పేద ప్రజలకు మంచి చేసే ఆలోచనలను కూటమి నాయకులకు కలిగించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆధ్వర్యాన పూజలు నిర్వహించారు.

18న గవర్నర్‌కు కోటి సంతకాల ప్రతులు అందజేత

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం కాకుండా పోరాడుతామని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రమంతా సేకరించిన సంతకాల ప్రతులను ఈనెల 18న గవర్నర్‌కు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మజ్జిశ్రీనివాసరావు, మాజీడిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ పక్కాగా జరగాలి

- బ్యాంకు గ్యారెంటీ సమర్పించని మిల్లులను డీ ట్యాగ్ చేస్తాం
- జెసి సేధుమాధవన్

దత్తిరాజేరు : పెదమానాపురంలో మిల్లులో తనిఖీలు చేస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-కంటోన్మెంట్/దత్తిరాజేరు

ధాన్యం సేకరణలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ ఆదేశించారు. బుధవారం రెవిన్యూ అధికారులతో వర్చువల్ గా సమీక్షించారు. జిల్లాకు ఖరీఫ్ సీజన్‌లో 1,23,472 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం నిర్ణయించగా, ఇప్పటివరకు 1,08,687 మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయినట్లు తెలిపారు. రైతుల నుంచి పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17,578 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించామని,కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి చెల్లింపులు వేగంగా చేస్తూ, ఇప్పటివరకు బ్యాంకుల నుండి రూ.172.84 కోట్లు బ్యాంక్ గ్యారెంటీలు అందుబాటులోకి వచ్చాయని, రైతులకు రూ.185.93 కోట్లు చెల్లింపులు చేశామని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎక్కడైనా ఎక్కువగా ధాన్యాన్ని తీసుకున్న, బిజిలు సమర్పించకపోతే సంబంధిత మిల్లులను డీ ట్యాగ్ చేయాలని తెలిపారు. ఇప్పటికే నోటీస్ లు జారీ చేశామని, వారి వివరణ కోసం చూస్తున్నామని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు హాజరు ప్రతి రోజు పెట్టాలని, హాజరు కానీ వారిని తొలగించాలని ఆదేశించారు.

ట్రక్ షీట్లు వేగంగా జారీ చేయాలి

ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ట్రక్ షీట్లను వేగంగా జారీ చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు. దత్తిరాజేరు మండలం పెదమానాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను, తేమ కొలిచే విధానాన్ని పరిశీలించారు. రైతులు ఇబ్బంది పడకుండా వీలైనంత వేగంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ సత్య మోడర్న్ రైస్‌మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్‌షీట్లు, గోనె సంచులను పరిశీలించారు. ట్రక్ షీట్లు జారీ ఆలస్యం అవుతోందని గుర్తించి, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సజావుగా మిల్లింగ్ పూర్తి చేసి, సిఎంఆర్ అందజేయాలని ఆదేశించారు. ఆయన వెంట మండల తాహాశీల్దార్, ఎంపిడిఒ, ఎఒ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సహాయ శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం లీగల్

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సహాయ శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎం బబిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ హక్కులు ప్రతి వ్యక్తికి జన్మనిచ్చిన ప్రాథమిక హక్కులు అని, కులం-మతం - జాతి -లింగం- వైవిధ్యాలకు అతీతంగా ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. హింస వివక్ష బలహీనవర్గాలపై జరుగుతున్న హక్కుల ఉల్లంఘనలను అరికట్టడంలో విద్యార్థులు, పౌర సమాజం, ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలనాక్నరు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ

ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

నిర్వహిస్తున్న విధులను, జాతీయ లోక్ అదాలకు సందేశాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు ఉద్దేశంతో సంచార వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎపి సిపిఎస్ఇఎ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాజీ పఠాన్ డిమాండ్ చేశారు. విజయనగరం వచ్చిన ఆయన జిల్లా ఖజానా కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీతాలు, డిఎలు, పిఆర్‌సిలు ఎన్నో బకాయిలు ఉన్నాయని, బకాయిలను వెంటనే ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. ఎన్నికల ముందు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది ఎనిమిది నెలలు కావస్తున్నా సిపిఎస్ రద్దు ఊసేలేదన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కరీం రాజేశ్వరరావు, చీరల కిరణ్ కుమార్, ఎల్‌బి యుగంధర్, జి.సతీష్ కుమార్, ఎస్‌టిఐ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంచేస్తున్న విద్యార్థులతో సత్య కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు తదితరులు

సత్య కళాశాల విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

స్థానిక సత్య డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. కాలేజీ విద్యార్థులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమానికి హాజరైన కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ రక్తదానం వంటి మహత్తర సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. యువతలో సేవా భావం పెంపొందించడం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సంవత్సరం పొడుగున ఎక్కడ రక్తం అవసరమయిన వెళ్ళి దానం చేస్తున్నారని ఈ క్యాంపులో కూడా 63 మంది రక్త దానం చేశారని అభినందించారు. శిబిరంలో పాల్గొన్న దాతలకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్‌సీసీ అధికారులు కెప్టెన్ ఎం.సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి సూరపునాయుడును ప్రిన్సిపాల్,సంచాలకులు అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కెఆర్‌డి ప్రసాద్ రావు, ఎపిపి ఆర్‌డి ఎం.రాము, డాక్టర్ దేవివరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెట్ పరీక్ష

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలోని 5 కేంద్రాలలో టెట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం జరిగిన పరీక్షలకు 590 మందికి గాను 553 మంది హాజరు కాగా మధ్యాహ్నం 561 మందికి గాను 496 మంది హాజరయ్యారు. ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లు, జిల్లా విద్యాశాఖాధికారి, పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. టెట్ పరీక్షలు చాలా ప్రశాంతంగా జరిగాయని డిఇఒ మాణిక్యం నాయుడు తెలిపారు.

ఆగ్రహ ర్యాలీకి తరలి రండి : కాంగ్రెస్

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఓటు దొంగల్లార ...అధికార పీఠాలు దిగిపోండి అంటూ ఈనెల 14న డిల్లీ "రాంలీలా మైదానం లో జరిగే కాంగ్రెస్ ఆగ్రహ ర్యాలీకి పార్టీలకు అతీతంగా వేలాదిగా హాజరు కావాలని డిసిసి అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ పిలుపునిచ్చారు . బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణే ఓటు హక్కును కాపాడుతుందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌ను నిలదీస్తూ .. ప్రజాస్వామ్యాన్ని జవాబుదారీ గా మార్చుకుందామన్నారు. కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ గేదెల తిరుపతి, విజయనగరం నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

ప్రజాశక్తి-కంటోన్మెంట్

లక్ష్యంతో చదివితో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని ఎస్‌పి ఎఆర్ దామోదర్ అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, ఎ.బి.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆన్స్ గర్ల్స్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్‌పి దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి భవిష్యత్తును నిర్ణయించేది చదువేనన్న విషయాన్ని విద్యార్థులు ముందుగా గుర్తించాలన్నారు. ఆత్మ విశ్వాసంతో, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తెలిసీ తెలియని వయస్సు లో ప్రలోభాలకు లొంగడం, ఆకర్షణలకు లోనుకావడం, సోషల్ మీడియాకు అలవాటు పడడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. సాంకేతికత అన్నది నేడు ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉందని, దీనిని సక్రమంగా వినియోగించుకొంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అలాకాకుండా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం, రీల్స్, ట్విట్టరు వంటి సోషల్ మీడియా మాధ్యమాలకు అలవాటు పడితే లక్ష్యం దెబ్బ తింటుందన్నారు. చదువుకొనే వయసులో ఆకతాయిల మాయ మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. అమ్మాయిలకు ఎక్కడైనా, ఏమైనా ఇబ్బందులు తలెత్తినా, ఈవ్ టీజింగు గురైనా డయల్ 100 లేదా 112కు ఫోను చేయాలన్నారు. విద్యార్థులు గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఒకసారి గంజాయి సేవించడం అలవాటైతే, భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. గంజాయి అలవాటు కారణంగా సమాజంలోను, కుటుంబంలోను గౌరవం కోల్పోవడంతో పాటు, క్రిమినల్

సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌పి ఎఆర్ దామోదర్

కేసుల్లో నిందితులుగా మారుతారన్న వాస్తవాన్ని విద్యార్థులు, యువత గుర్తించాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ ఎ.కృష్ణ ప్రసాద్, ఎ.బి. చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎం.ఎన్.స్వరూప్, సెట్విజ్ సిఇఒ హమ్సిక, నిత్యశ్రీ, విశ్వేశ్వరరావు, డిఇఒ యు.మాణిక్యం నాయుడు, డిఎస్‌పి ఆర్.గోవిందరావు, ఆర్ఐఒ ఎస్.తవిటి నాయుడు, హెచ్ఎం కవిత, సీనియర్ అడ్వకేట్ కూరెళ్ళ శ్రీనివాసరావు, సిఐలు ఎ.వి.లీలారావు, అంబేద్కర్, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, సిహెచ్.సూరి నాయుడు, సెట్విజ్ మేనేజర్ రమణ పాల్గొన్నారు.

మానవ హక్కులను కాపాడే బాధ్యత అందరిది

బొబ్బిలి : మానవ హక్కులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణిరావు అన్నారు. పట్టణంలోని కల్యాణ మండపంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతి, లింగం, జాతీయత, భాష, మతం బేధాలు లేకుండా జీవించే హక్కు ప్రతిఒక్కరిపై ఉండన్నారు. జీవించే హక్కు, స్వేచ్ఛ, బానిసత్వం నుండి విముక్తి, భావ ప్రకటనా స్వేచ్ఛ, పని చేసే హక్కు, విద్య పొందే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటాయన్నారు. మానవ హక్కులు కేవలం ప్రభుత్వాలు లేదా సంస్థల బాధ్యత మాత్రమే కాదు, మనందరి బాధ్యత. మన చుట్టూ ఉన్నవారి హక్కులను గౌరవించడం, వివక్షను వ్యతిరేకించడం, బలహీనుల పక్షాన నిలబడటం మన కర్తవ్యమని అన్నారు. మన హక్కులను తెలుసుకోవడమే కాకుండా, ఇతరుల హక్కులను పరిరక్షించడానికి కూడా కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐ కె. సతీష్ కుమార్, మానవ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మానస, న్యాయవాది రామనర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బొబ్బిలి సివిల్‌జడ్జి రోహిణిరావు

ఎక్సైజ్‌శాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కంటోన్మెంట్

స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిసి వై.శ్రీనివాస్ చౌదరి, అసిస్టెంట్ కమిషనర్ పి. రామచంద్రరావు, విజయనగరం బి.శ్రీనాధుడు, సూపరింటెండెంట్ ఎస్.దొర ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వైద్యులు బుధవారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. సిఐలు,ఎస్ఐలు, సిబ్బంది మొత్తంగా 59 మంది వైద్య పరీక్షలు పాల్గొన్నారు. వైద్య పరీక్షలు రెండు రోజులు జరుగుతాయని, వన్‌టౌన్‌సిఐ కె.మన్మధ రావు తెలిపారు

చెత్త సేకరణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలో చెత్త సేకరణ తరలింపు ప్రక్రియలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని ప్రజారోగ్య సిబ్బందికి, కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. బుధవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. డివిజన్ వారీగా వివిధ అంశాలపై చర్చించారు. ఇంటింటి చెత్త సేకరణ శతశాతం జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ట్రేడ్ లైసెన్సులు విధింపు, వసూళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

నగరంలో పర్యటించిన కమిషనర్

నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల నుండి పలు వివరాలను సేకరించారు. తడి చెత్త పొడి చెత్త అందిస్తున్న తీరు, రెండు బుట్టల విధానం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య విధానాన్ని గమనించారు. 55వ నెంబర్ సచివాలయాన్ని తనిఖీ చేశారు. కెఎల్ పురం రాజుల వీధి ప్రాంతంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను తనిఖీ చేశారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు

ఇపిఎఫ్ పింఛను రూ.9వేలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి-గరివిడి

ఇపిఎఫ్ కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని, పెన్షన్ దారులకు ఉచిత వైద్యం అందించాలని, ప్రయాణ రాయితీ ఇవ్వాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నాకు మద్దతుగా ఇక్కడ నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి అందజేశారు. కార్యక్రమంలో పెన్షనర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓఎస్ఎన్ మూర్తి జిల్లా అధ్యక్షులు జె.విశ్వనాథరాజు, కోశాధికారి ఎ.గౌరినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కంది రామారావు, కమిటీ సభ్యులు గంట్యాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి : జెసి

ప్రజాశక్తి-దత్తిరాజేరు

ప్రతి విద్యార్థి, విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు అహర్నిశలు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్ కోరారు. బుధవారం దత్తరాజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి, ఐఎఎస్ అధికారి మిత్తిరెడ్డి కుర్మారావు ప్రస్తుతం కర్ణాటక రాష్టంలో సర్వశిక్ష డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన తాను చదువుకున్న పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా, ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఐదుగురు విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, విలువైన పుస్తకాలతో బాటు నగదు బహుమతులు అందజేస్తున్నారు. ఈ బహుమతులను జిల్లా జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, మిత్తిరెడ్డి కుర్మారావు తండ్రి మిత్తిరెడ్డి ఆదినారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో బొబ్బిలి డివిజన్ ఉప

విద్యార్థులనుద్దేశించి మాట్లాడతుతున్న జెసి సేధుమాధవన్

విద్యాశాఖాధికారి మోహన్ రావు, దత్తిరాజేరు తహశీల్దార్, ఎంపిడిఒ, మండల విద్యాశాఖాధికారి సుధాకర్ , కుర్మారావు అన్నయ్య వెంకటరమణ, పాఠశాల హెచ్ఎం శశికళ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి -కంటోన్మెంట్

జిల్లాలోని వివిధ న్యాయ స్థానాల్లో ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్‌పి ఎ.ఆర్.దామోదర్ బుధవారం ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో నమోదైన కేసుల్లో ఇరు వర్గాలు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ కేసులు, ఎక్సైజ్, రోడ్డు ప్రమాద కేసులు, పెండింగ్ ఈ చలాన్లు, ఇతర కాంపౌండు కేసులను ముందుగా గుర్తించాలన్నారు. ఆయాకేసుల్లో ఇరు వర్గాలతో సంప్రదించి, సమావేశాలు నిర్వహించి, వారు రాజీ అయ్యే విధంగా మానవతా దృక్పదంతో వ్యవహరించాలన్నారు. ప్రతీ రోజూ లోక్ అదాలతో పరిష్కారమయ్యే కేసులను సంబంధిత అధికారులను పర్యవేక్షించాలన్నారు. కేసుల్లోని ఇరు వర్గాలపై ఒత్తిడి లేకుండా, సహకారాత్మక వాతావరణంలో రాజీ అయ్యేలా వారిని ప్రోత్సహించాలన్నారు.ఎక్కువ కేసులు లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడం వలన న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని ఎస్‌పి అన్నారు.

ఎస్ఎఫ్ఐ మన్యం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సింహాచలం, అనిల్

ప్రజాశక్తి-పార్వతీపురం

పార్వతీపురంలోని గిరిజన సామాజిక భవనంలో ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా మహాసభ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.అఖిల్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా హిమరిక సింహాచలం, కార్యదర్శిగా బిడ్డిక అనిల్, సహాయ కార్యదర్శులుగా టి.అఖిల్, ఎ.గంగారం, ఉపాధ్యక్షులుగా సురేష్ ఎన్నికయ్యారు.

సింహాచలం, అనిల్

గిరిజన కుటుంబాలకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి- శృంగవరపుకోట

స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్‌కోట మేజర్ పంచాయతీ పరిధిలోగల గిరిశిఖర గ్రామమైన రేగ పుణ్యగిరిలో 45 గిరిజన కుటుంబాలకు చలికాలం సందర్భంగా రగ్గులు, స్వెట్టర్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, డాక్టర్ రంది త్రినాధరావు, మల్లా రామకృష్ణ, విన్నకోట శ్రీరామమూర్తి, చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, ఎంఎస్ఎన్ మూర్తి, కోశాధికారి గణేష్, వి.మురళి, ఐ.తిరుపతిరావు, బి.అప్పలరాజు, ఆర్.అప్పారావు, జి. శంకర్రావు, కెవిఆర్ రాజు, కె.శ్రీనివాసరావు, నాయుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పేదలకు దుప్పట్లు పంపిణీ

బొబ్బిలి: పట్టణంలోని బుధవారం విశ్వనాథ గురుస్వామి వర్ధంతి సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయం వద్ద పేదలకు మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాజా వేణుగోపాలరావు, పాల్గొన్నారు.

కెజిబివి సందర్శన

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని బక్కునాయుడుపేట కెజిబివి వసతి గృహాన్ని బుధవారం ఎంఇఒ. పి. బాలభాస్కరరావు సందర్శించారు. పదవ తరగతి విద్యార్థినిలు 100 డేస్ యాక్షన్‌ప్లాన్ చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహంలో చదివిన విద్యార్థులందరూ ప్రథమ స్థానంను సంపాదించాలని, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు, వసతి గృహానికి, పేరెంట్స్ కు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వసతిగృహంలో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కెజిబివి ప్రిన్సిపాల్ కిరణ్మయి ఉన్నారు.

గ్రామాల్లో సోషల్ ఆడిట్ బృందం పర్యటన

ప్రజాశక్తి - వేపాడ

మండలంలో 2024-25 కాలంలో చేపట్టిన ఉపాధి పనులపై జిల్లా సోషల్ ఆడిట్ టీమ్ పలు గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తున్నట్టు ఎపిఒ ఆదిలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల ఒకటి నుంచి జనవరి 12 వరకూ ఈ బృందాలు గ్రామాల్లో తిరిగి పనుల వివరాలు, నిధులు, వివిధ పనులపై పరిశీలన చేయనున్నారని చెప్పారు.

కబ్జా చెర నుంచి చెరువులను రక్షించాలి

ప్రజాశక్తి - శృంగవరపుకోట

మండలంలోని కిల్తంపాలెం రెవెన్యూ పరిధిలో కబ్జాలకు గురవుతున్న చెరువు, కాలువలు, రస్తాలు, ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షులు ముత్యాల నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కిల్తంపాలెం రెవెన్యూలో ప్రభుత్వ భూములు, జల వనరుల కబ్జాలపై పత్రికల్లో వస్తున్న కథనాలపై స్పందించి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కిల్తంపాలెం పంచాయతీ పరిధిలో 42 చెరువులు బంధలు ఉండగా వాటిలో 90 శాతం ఆక్రమణలో ఉన్నాయని, వాటిని పరిరక్షించాలని కోరారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - మెంటాడ

మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఎం.రాజేశ్వరి మాట్లాడుతూ దేశంలో బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల లోపు బాలికలు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం జరిపిస్తే అది చట్టరీత్యా నేరం అని తెలిపారు. ఇటువంటి బాల్య వివాహాలు జరిపించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయని గుర్తుచేశారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ వరి పంట వల్ల వ్యవసాయ మదుపులు ఎక్కువ, దిగుబడి తక్కువ, ప్రభుత్వం రాయితీలతో కూడిన బోరు బావులను వినియోగించుకుని వాణిజ్య పంటలపై మక్కువ చూపి అధిక లాభాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు డి.ధనలక్ష్మి, కె.హైమా, ఎపిఎం అన్నపూర్ణ పాల్గొన్నారు.

రావివలసలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - చీపురుపల్లి

మండలంలోని రావివలస గ్రామంలో పట్టణానికి చెందిన సత్యరామ డిగ్రీ కాలేజీ విద్యార్థులు బుధవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా గత మూడు రోజులుగా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా, పరిసరా పరిశుభ్రం చేశారు. రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్న స్క్రబ్ టైఫస్ జ్వరాలపట్ల గ్రామస్తులను అప్రమత్తం చేశారు. రోడ్డునకు ఆనుకుని ఉన్న పొదలను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు పిఎ టి.ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన

ప్రజాశక్తి - కొత్తవలస

మండలంలోని వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలోని బిఆర్ అంబేద్కర్ గురుకులంలో బుధవారం ప్రిన్సిపాల్ ఎస్‌విఎస్ లక్ష్మీ ఆధ్వర్యంలో స్క్రబ్ టైఫస్ జ్వరాలుపై పిహెచ్‌సి హెచ్ఎస్ ఈశ్వరరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్క్రబ్ టైఫస్ వల్ల అధిక జ్వరం, శరీరంపై నల్లటి మచ్చ ఏర్పడటం, తలనొప్పి, అలసట, ఒళ్ళు నొప్పులు, కళ్ళు ఎర్రబడటం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వాంతులు, వంటి లక్షణాలు కనబడతాయని చెప్పారు. ఇది అంటువ్యాధి కాదని, ఒకరి నుండి ఒకరికి రాదని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, ఎటు వంటి కీటకాలు కరిచినా, వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్ళి వైద్య తనిఖీలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏఎన్ఎమ్ లక్ష్మీ, స్టాఫ్ నర్స్ దీప, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలి

ప్రజాశక్తి- గంట్యాడ

బాల బాలికలు లైంగిక వేధింపులకు శారీరక మానసిక ఇబ్బందులకు గురి కాకుండా ఉండడం కోసం తల్లిదండ్రులు స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని వైద్య ఆరోగ్యశాఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎస్‌వి రమణ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం లైంగిక దాడుల నివారణపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లలు చదువులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టినప్పుడే పై చదువులు చదవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. పిల్లలు ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గ్రహించి ఉన్నత స్థానాలకు ఎదగడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నీలకంఠేశ్వర్‌రెడ్డి, ఐసిడిఎస్ పిఒ భారతి, డాక్టర్ హేమలత, వందన, కౌన్సిలర్ లావణ్య, డిఎంఒ సుజాత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం పెంచాలి

ప్రజాశక్తి- వేపాడ

మండలంలో పనిచేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ డిప్యూటీ ఎంపిడిఒ రవికుమార్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ మ్యాండేస్ విధానం రద్దు చేసి మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఫీల్డ్‌అసిస్టెంట్ మరణిస్తే వారి కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల భద్రతా సౌకర్యం కల్పించాలని కోరారు. గత కొన్నేళ్లుగా తమపై పని భారం గణనీయంగా పెరిగినా, వేతనాలు మాత్రం పెరగకపోవడంతో కుటుంబాలను పోషించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఎంప్లాయిమెంట్ గ్యారంటీ పథకం అమలు, పనుల పర్యవేక్షణ, కార్డుల నవీకరణ, డేటా నమోదు వంటి అనేక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ వేతనం తగినంతగా లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ ప్రెసిడెంట్ ఆతవ ఈశ్వరమ్మ, కార్యదర్శి ద్వారపూడి నాగేశ్వరరావు, పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వినతినిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

తునివాడలో మహిళా సంఘాల నిరసన

◆ విఒఎ రూ.50లక్షల వరకూ స్వాహా చేసిందని ఆరోపణ ◆ఒకే వ్యక్తికి సిఎఫ్, బ్యాంకు మిత్ర పోస్టులు ఇవ్వడంపై మండిపాటు

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని తునివాడ గ్రామంలో విఒఎ అల్లు అరుణ కుమారి, ఆమె భర్త శ్రీధర్ గ్రామస్థాయి మహిళా సంఘాల నిధులు, బ్యాంకు మిత్ర ద్వారా డ్రా చేసిన నిధులు స్వాహా చేసినందుకు గ్రామంలో బుధవారం మహిళా సంఘాలు, సర్పంచ్ కెంబూరు ఉషారాణి, టిడిపి నాయకులు ధనంజయరావు కలిసి విఒఎ ఇంటి ముందు న్యాయం చేయాలని నిరసన తెలిపారు. మహిళా సంఘాలకు చెందిన నిధులు స్వాహా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులకు రుణాలు కట్టాలని నగదు తీసుకొని సొంతానికి వినియోగించుకుని బ్యాంకులకు కట్టడం లేదని ఆరోపించారు. 2018 నుంచి బ్యాంక్ బకాయిలు మహిళా సంఘాలకు ఎక్కువగా పేరుకుపోయాయని మహిళా సంఘ సభ్యులు ఆవేదన చెందారు. మహిళా సంఘాలకు బ్యాంకులకు లింకేజీలు చేసి రుణాలు ఇచ్చేందుకు సభ్యుల దగ్గర భారీ మొత్తంలో అరుణ్ కుమారి, అతని భర్త శ్రీధర్ తీసుకున్నారని ఆరోపించారు. గ్రామంలో 42 సంఘాల నుంచి సుమారు రూ.50 లక్షల వరకు నిధులు చేతివాటం ప్రదర్శించి నిధులు దుర్వినియోగం చేశారని పప్పుల వరలక్ష్మి, వంజరాపు ప్రసన్న, కల్లేపల్లి వరలక్ష్మితో పాటు పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అరుణ ఒక్కరే విఒఎతో పాటు బ్యాంకు మిత్రగా కూడా పనిచేయడంతో మరింత నిధులు దోచేసిందని ఆరోపించారు. బ్యాంకు మిత్ర లబ్ధిదారుని ఆధార్‌కార్డు, బ్యాంకు ఎకౌంటుతో నగదు ఇవ్వాలి కానీ లబ్ధిదారుని వద్ద వేలిముద్ర వేసి ముద్ర పడలేదని చెప్పి ఉపాధి కూలీలకు, మహిళా సంఘాల సభ్యులకు, బ్యాంకు లబ్ధిదారులకు, మోసం చేసి నగదు స్వాహా చేస్తున్నారని చెప్పారు. అరుణ కుమారిపై ఆంధ్రా బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్‌పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అరుణకుమారి చేతివాటంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

నిరసన తెలుపుతున్న మహిళలు

మహిళా సంఘాల డబ్బులు దోచేస్తుంది

తునివాడ గ్రామంలో విఒఎగా పనిచేస్తున్న అల్లు అరుణకుమారి మహిళా సంఘాల డబ్బులు దోచేస్తున్నారు. శ్రీనిధి, జనరల్ బ్యాంకు రుణాలు తీసుకుంటే సభ్యుల నుంచి భారీ మొత్తంలో నగదు చెల్లిస్తే గాని లింకేజీ చేయడం లేదు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి.

పప్పుల వరలక్ష్మి, మహిళా సంఘ సభ్యులు,తునివాడ

రెండు ఉద్యోగాలు చేస్తోంది

తునివాడ పంచాయతీలో పనిచేస్తున్న విఒఎ అరుణ కుమారి బ్యాంకు మిత్రగా కూడా పనిచేస్తున్నారు. ఉపాధి కూలీలు, మహిళా సంఘాలు, బ్యాంకు లబ్ధిదారుల వద్ద నుంచే వేలిముద్రలు వేసి డబ్బులు కాజేస్తుంది. అడిగితే సర్వర్ డౌన్ అని అంటున్నారు. వృద్ధులు అడిగితే నీ దిక్కును వద్ద చెప్పుకో అని ఎదురు సమాధానం చెబుతున్నారు. అధికారులు పూరిస్థాయిలో విచారణ చేపట్టాలి.

వంజరాపు ప్రసన్న, మహిళా సంఘ సభ్యులు, తునివాడ.

పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి రికవరీ చేస్తాం

తునివాడ గ్రామంలో పనిచేస్తున్న విఒఎ అరుణ కుమారి, తన భర్త శ్రీధర్ చేతివాటం ప్రదర్శించి, నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదు అందింది. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అరుణకుమారి పై చర్యలు తీసుకుంటాం. ఆమె రెండు పోస్టులు చేయడం వాస్తవం. దీనిపై కూడా చర్యలు తీసుకుని నిధులు రికవరీ చేస్తాం.

బాసిన గోవిందరావు, ఎపిఎం, రేగిడి

రహదారులకు రూ.9.70 కోట్లు

ప్రజాశక్తి - చీపురుపల్లి

నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల అభివృద్ధికి రూ. 9.70 కోట్లను మంజూరు చేసిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎపిఆర్ఆర్ ఎస్‌పి ద్వారా ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు కృషితో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయన్నారు. మెరకముడిదాం మండలం గొట్టుపల్లి రోడ్డు నుంచి నరసయ్యపేటకు, గుర్ల మండలం ఆనందపురం నుండి చింతలపేట, వయా పూతికపేట, గుర్ల అప్రోచ్ రోడ్డు నుంచి పెదమజ్జిపేట వరకు, గరివిడి జిజి రోడ్డు నుండి ఇప్పలవలస రోడ్డు వయా రేగటి వరకు రహదారులకు నిధు మంజూరయ్య అన్నారు. గరివిడి మండలం జిజి రోడ్డు నుండి కుమరాం వయా విజయరాంపురం వరకు, గరివిడి జిజి రోడ్డు నుండి తాటిగూడ వరకు, శేరీపేట నుండి గరివిడి రైల్వే స్టేషన్ వరకు, చీపురుపల్లి మండలం కలిసెట్టిబడి రోడ్డు నుండి పెదనాడపల్లి వయా చిలకరాల బడి వరకు, మండలంలోని లావేరు రోడ్డు నుండి మొగదిపేట వయా పత్తికాయవలస వరకు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని వివరించారు.

టెట్ నుంచి మినహాయించండి

ప్రజాశక్తి- బొబ్బిలి

టెట్ పరీక్ష నుంచి ఇన్ సర్వీస్ టీచర్లను మినహాయించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2010 ముందు చేరిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. రాష్ట్రప్రభుత్వం టెట్ పరీక్షను రద్దు చేయాలని రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని, విద్యాహక్కుచట్టం సెక్షన్ 23 లో మార్పులు చేయాలని కోరారు. పదో తరగతి విద్యార్థులకు చేపడుతున్న 100 రోజులు యాక్షన్ ప్లాన్‌లో జనరల్ సెలవులను మినహాయించాలని, విద్యార్థులకు ప్రతిరోజూ పరీక్షల పేరుతో ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, జనవరి 28న ఢిల్లీలోని జంతర్‌మంత్ర్ వద్ద మహాదర్నా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్, జిల్లా కార్యదర్శి కేశవరావు, జిల్లా నాయకులు స్వామినాయుడు, సత్యన్నారాయణ, మండల నాయకులు సుధాకర్, శంకరరావు, మహేష్, రమేష్, చిట్టిబాబు, రామారావు, నాగేశ్వరరావు, కృష్ణదాసు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

శృంగవరపుకోట: టెట్ పరీక్ష నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయించాలని సుప్రీం కోర్టుల్లో రివ్యూ పిటిషన్ వేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ శ్రీనివాసరావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కోట యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎంవిఎస్ నారాయణ, ఆశపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి జివి రమణ, సీనియర్ నాయకులు వెంకటరావు, గౌరవాధ్యక్షులు విఎస్ దేవుడు, ఉపాధ్యక్షులు ఏవి లక్ష్మి, కోశాధికారి అలమండ రాము తదితరులు పాల్గొన్నారు.

కౌశల్ పరీక్షలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ప్రతిభాన్వేషణ పరీక్ష (కౌశల్ - 2025)లో జిల్లా స్థాయి నుంచి జరజాపుపేట ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని దాడి తనుశ్రీ పోస్టర్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా బుధవారం డిఇఒ చేతులు మీదుగా తనుశ్రీ నగదు బహుమతి అందుకున్నారు. ఈ నెల 27, 28 తేదీలలో తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి ప్రతిభాన్వేషణ పరీక్షకు ఆమె హాజరుకానుంది. ఈ విజయానికి తగిన శిక్షణ, మార్గనిర్దేశం అందించిన గణిత ఉపాధ్యాయులు బంగారయ్య, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీను మాస్టర్‌ని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని తనుశ్రీ రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాల ప్రతిష్టను మరింతగా పెంచాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయికి మండవకురిటి విద్యార్థి

సంతకవిటి: మండలంలోని మండవకురిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి పి.తనుష్ భారత విజ్ఞాన మండలి, విజ్ఞాన భారతి నిర్వహించిన కౌశల్ సైన్స్ క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. బుధవారం డిఇఒ చేతుల మీదుగా తనుష్‌కు జ్ఞాపిక, మెరిట్ సర్టిఫికేట్ ప్రదానం అందజేశారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమణమ్మ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థిని అభినందించారు.

డిఇఒ చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న తనుశ్రీ

స్త్రీనిధి లక్ష్యాలను చేరాలి

ప్రజాశక్తి- మెరకముడిదాం

మండల సమాఖ్య సమావేశం అధ్యక్షులు తాడేలా స్వాతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. స్త్రీనిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణమనాయుడు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎ. చిట్టిబాబు, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ స్వామినాయుడు హాజరై స్త్రీ నిధి రుణాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఎం.వి రాజశేఖర్ రావు, సీసీలు, అన్ని గ్రామాల అధ్యక్షులు, గ్రామ సంఘం సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సంతకవిటి: స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం మహిళా సమాఖ్య సమావేశం ఎ.మంగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వెలుగు జిల్లా సంస్థ అదనపు సంచాలకులు డాక్టర్ డి. రత్నాకర్, జిల్లా ప్రాజెక్టు అధికారి ఏ.చిరంజీవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యుల అవసరాలను బట్టి మాత్రమే రుణాలు మంజూరు చేస్తామని, తీసుకున్న రుణాలతో జీవనోపాధి కార్యకలాపాలు తప్పనిసరిగా ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఎం దదికుమార్, ఎపిసిఎన్ఎఫ్ డిపిఎం ఆనందరావు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

ప్రజాశక్తి - బొబ్బిలి

మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేదానికి ప్రజలు, వ్యాపారాలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి కోరారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో బుధవారం షాపులను తనిఖీ చేసి ప్లాస్టిక్ గ్లాసులు, సంచులు అమ్ముతున్న వ్యాపారాలపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేదానికి మున్సిపల్ ఉద్యోగులతో టీములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు అమ్మిన, వాడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధం కఠినంగా అమలు చేస్తామన్నారు.

నాయిడు కాలనీలో పర్యటన

పట్టణంలోని నాయుడు కాలనీలో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి పర్యటించారు. కాలువలలో పూడికలు తీయాలనీ, రోడ్లుపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకువాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు పని విధానాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

అవినీతిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - బొబ్బిలి

మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనులు చేయకుండా బిల్లులు పెట్టి జనరల్ ఫండ్‌ను దోచేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. ఏడో వార్డు చాకలి వీధిలో బోరు వేయకుండానే రూ.1.20లక్షలు తినేశారని, కాలువల్లో పూడికలు తీయడానికి రూ.8.14లక్షలు జనరల్ ఫండ్ నుంచే డ్రా చేశారని చెప్పారు. కంచర వీధిలో లంక అప్పారావు వీలునామా మనవడుకు రాస్తే ఇంటి పన్ను మార్చడానికి అవినీతికి పాల్పడ్డారని గుర్తు చేశారు. ప్రభుత్వం కమిషనర్‌కు కారు ఎంగేజ్ చేస్తే ప్రైవేట్ డ్రైవర్ కాకుండా మున్సిపాలిటీలో పనిచేస్తున్న డ్రైవర్‌ను పెట్టి డబ్బులు తినేస్తున్నారని, రూ.1.5లక్షలు లంచం తీసుకొని నీలిరోతు గౌరమ్మ ఇంటి పన్ను మార్చారని ఆరోపించారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఒక అధికారి మూడంతస్తుల బిల్డింగ్ ఉంటే కింద అంతస్తుకు మాత్రమే పన్ను కడుతున్నట్లు తెలుస్తుందన్నారు. పారిశుధ్య కార్మికులు చనిపోతున్నా వారి స్థానంలో వాళ్ళ బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని, అవసరం లేని పనిలో 4 నుండి 5 లక్షలు తీసుకొని కాంట్రాక్టు ఉద్యోగాలు వేస్తున్నారని విమర్శించారు. ప్రజల వద్ద ముక్కు పిండి ఇంటి పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు ఆ డబ్బులు తినేస్తున్నారని అన్నారు. జనరల్ ఫండ్ ను ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్న విధానం పైన డిసెంబర్ 15 ధర్నా చేపడతామని అన్నారు. సంబంధిత పై అధికారులు మున్సిపాలిటీ చేస్తున్న పనులు అన్నిటి పైన దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు సింగిరెడ్డి గోపాలు, జి. వాసు పాల్గొన్నారు.

జీవించే హక్కు అంటే గౌరవంగా జీవించడం

ప్రజాశక్తి- శృంగవరపుకోట

జీవించే హక్కు అంటే గౌరవంగా జీవించడమని న్యాయమూర్తి బి.కనకలక్ష్మి అన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా, మండల న్యాయ సేవల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయం మేరకు డిసెంబర్ 10వ తేదీన ఏటా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కలిగిన జీవితం ప్రతి మనిషి హక్కు అని ఇవి జాతీయంగా, అంతర్జాతీయంగా రక్షింపబడుతు న్నాయని అన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రతి దేశం మానవ హక్కుల ఉల్లంఘనకు గురికాకుండా రాజ్యాంగాల ద్వారా సంరక్షింపబడుతున్నాయ న్నారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాది బొబ్బిలి రామ కృష్ణ, హెచ్ఆర్‌సిఐ జిల్లా కార్యదర్శి యల్లపు సన్యాసిరావు, వార్డు సభ్యుడు డాక్టర్ చిప్పాడ శేషగిరి రావు, న్యాయవాదులు యమ్.అనురాధ, లోక్ అదాలత్ సభ్యుడు బి.సత్యన్నారాయణ, సీనియర్ న్యాయవాది ఆర్.సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ చల్లా రామకృష్ణ, ప్రసాద్, ప్రిన్సిపాల్ యమ్.భాస్కరరావు, ఎయస్ఐ. గోవిందరావు, కోర్టు సిబ్బంది కె.శ్రీనివాసరావు, హెచ్ఆర్‌సిఐ రాష్ట్ర ప్రోగ్రాం కార్యదర్శి ఎ.రమణ, దక్షిణ భారత జనరల్ కార్యదర్శి పి.అన్వేష్, ఎ. ప్రభాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి బి.కనకలక్ష్మి

మాట్లాడుతున్న న్యాయమూర్తి కనకలక్ష్మి

దర్శకుడు రూ.4 లక్షలు విరాళం

ప్రజాశక్తి- దత్తిరాజేరు

మండలంలోని టి. బూర్జవలస గ్రామంలో నూతన శివాలయ నిర్మాణంలో భాగంగా మరకత శివలింగం కొనడానికి ప్రముఖ చిత్ర దర్శకుడు ప్రవీణ్, అర్చన దంపతులు రూ.4లక్షలు విరాళాన్ని గ్రామ పెద్దలకు బుధవారం అందజేశారు. మెరకముడిదాం మండలం గర్భాం గ్రామానికి చెందిన ప్రవీణ్ హైదరాబాదులో ప్రముఖ చిత్ర దర్శకుడిగా చందమామ కథలు, గరుడవేగ, గుంటూరు టాకీస్ వంటి సినిమాలు తీశారు. దాతల సహకారంతో శివాలయం నిర్మాణ పనులు వేదవంతంగా జరుగుతున్నాయని గ్రామ పెద్దలు మంత్రి అప్పలనాయుడు, క్రాంతి కుమార్, బంగారు నాయుడు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి- గంట్యాడ

మండలంలోని కొట్టారుబిల్లి జంక్షన్‌లో మన గ్రోమోర్ కేంద్రంలోని బుధవారం ఎరువులను ఎఒ బి. శ్యామ్‌కుమార్ తనిఖీ చేసి శ్యాంపుల్స్‌ను సేకరించారు. కాంప్లెక్స్ ఫొటాస్ వాటర్ శాలిబల్ ఎరువులు 28-28-0 క్వాలిటీలను, నాలుగు శాంపిల్స్‌ను తీశారు. ఎరువులు నాణ్యత పరీక్షలు నిమిత్తం ఈ శ్యాంపిల్స్ పంపుతున్నట్లు తెలిపారు. పరీక్షలలో ఎరువుల నాణ్యతలు తేడాలు ఉన్నట్లు కనిపిస్తే సంబంధిత వ్యాపారులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంతోష్ అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎరువులను తనిఖీ చేస్తున్న ఎఒ

జ్వర లక్షణాలుంటే సంప్రదించండి

ప్రజాశక్తి - జామి

ప్రజలకు జ్వర లక్షణాలు ఉన్న ఎడల వైద్య సిబ్బందిని సంప్రదించాలని జామి వైద్యాధికారులు డా ఆర్.సామ్రాజ్య లక్ష్మీ, డాక్టర్ ఎన్.నాగ శ్వేత అన్నారు. బుధవారం వెన్నె గ్రామంలో ఇంటింటి ఆరోగ్య సర్వే జరుగుతున్న తీరును ప్రత్యేకంగా ఎన్.నాగ శ్వేత పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, తలనొప్పి, కండరాల నొప్పులు, ఆకస్మికంగా జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు, మందులు కోసం ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మంచి ఆహారపు, వ్యాయామపు అలవాటులను పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని, వారి సేవలను వినియోగించుకోవాలని అన్నారు. పాము కాటు, కుక్క కాటు వాక్సిన్లు మందుల కొరత లేదని తెలియ చేశారు. ఆరోగ్య శిబిరం నిర్వహించి పలువురికి ఆరోగ్య పరీక్షలు, తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

13 తులాల బంగారం చోరీ

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని బాలకా వలస గ్రామంలో 13 తులాలు బంగారం చోరీకి గురైనట్లు ఎస్ఐ బాలకృష్ణ బుధవారం తెలిపారు. కిలారి కమల, తన భర్త పొలం పనులు నిమిత్తం ఇంటికి తాళాలు వేసుకొని వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఎప్పటిలాగే వేసిన తాళం వేసి నట్లు ఉంది కానీ బీరువాలో ఉన్న 13 తులాలు బంగారం లేకపోవడంతో అవాక్కయ్యారు. దీనిపై కమల స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ నెల మూడవ తేదీన బీరువాలో 13 తులాల బంగారం పెట్టామనీ, 5వ తేదిన బీరువా తెరిచి చూసేసరికి బంగారం లేకపోవడంతో ఆందోళనకు గురయ్యామని ఫిర్యాదులో పేర్కొన్నారు. కమల ఫిర్యాదు మేరకు సిఐ ఉపేంద్ర, ఎస్ఐ బాలకృష్ణ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం క్లూస్ టీమ్‌ను రప్పించి నమూనాలు సేకరించారు. సీఐ ఆధ్వర్యంలో అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నారు. ఫిర్యాదుదారులు తమ కుటుంబ సభ్యులపై అనుమానంగా ఉందని పోలీసుల దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు.

ట్రాక్టర్ నుంచి పడి యువకుడు మృతి

మెంటాడ: మండలంలోని గుర్ల సమీపంలోని బుధవారం రాత్రి ట్రాక్టర్ నుంచి జారిపడి కోటపర్తి గణేష్(17) అనే యువకుడు మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెదరాబ పంచాయతీ మూలవలస గ్రామానికి చెందిన రామవరపు ఎర్రయ్య, కోటపర్తి గణేష్ విజయనగరంలో సిమెంటు ఇటుకలు కొనుగోలు చేశారు. తిరిగి వస్తుండగా గుర్ల గ్రామానికి ముందు రోడ్డుపై గతుకుల కారణంగా ట్రాక్టర్ డ్రైవర్ రామవరపు ఎర్రయ్య పక్కన కూర్చున్న కోటపర్తి గణేష్ కుదుపులకు తుళ్ళిపడి కిందపడిపోయాడు. దీంతో ఆయన మీదుగా వెనుకచక్రాలు వెళ్లడంతో తలభాగంతోపాటు శరీరమంతా నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనను దగ్గర నుంచి చూసిన డ్రైవర్ ఎర్రయ్య షాక్‌కు గురై అపస్మారక స్థితికి చేరుకోగా ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానికులు, పోలీసులు అక్కడకు చేరుకుని ఎర్రయ్యకు సపర్యలు చేయడంతో కోలుకున్నాడు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి- శృంగవరపుకోట

మండలంలోని తిమిడి గ్రామంలో బుధవారం పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన కోరుకొండ రాముడు, సోములమ్మ దంపతులు ఇద్దరు పిల్లలతో నివాసముంటున్నారు. వంట చేస్తున్న పొయ్యి నుంచి మంటలు ఒక్కసారిగా ఎగిసిపడి పూరిల్లును తాకి కాలిపోయినట్లు చెబుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చే మంటలు ఆర్పినప్పటికీ మొత్తం దగ్ధమైపోవడం వల్ల సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బాధితులను తహశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ వినోద్, విఆర్ఒ రాంబాబు, సర్పంచ్ త్రినాధమ్మ, జనసేన నాయకుడు వబ్బిన సన్యాసినాయుడు పరామర్శించి, ప్రభుత్వం తరపున తాత్కాలిక సహాయం కింద 2 వేల రూపాయల నగదు, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, వంట పాత్రలు అందించారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL SENIOUR CIVIL JUDGE, AT VISAKHAPATNAM
I.P.No. 15/2024

Between :-
S.Tarakesh ...Petitioner
And
S.Ramu & 14 Others ...Respondents

Respondent - 3
V.Narayana Murthy, S/o. Ramanaidu, r/at.S.Kota, Vizianagaram - 535148..

Please take Notice that the above Insolvent petition filed by the petitioner against 14 respondents in the above court for declaring him as a insolvent person you are the 3rd respondent herein. Therefore you are calling upon to appear before the Honourable Court on 31/12/2025 at 10:30 am either in person or through an advocate failing which the matter will be heard and determined in your absence, ex-party as per law.
(By Order of the Court)

Y.Rama Mohana Rao
R.Madhavi Krishna Veni
Advocates, Cell No. 9291667603
Visakhapatnam.,
Date: 10/12/2025

I A NOTICE
IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, VIZIANAGARAM
IA 959/2024 A.S. /2024

Between:
1. Bagadi Venkata Ramana
2. Bagadi Manikayam .... Appellants

And:
Srihari Reddy & others ...... Respondents
To:
R.1. Srihari Reddy, s/o Not Known, Res: Baba Metta, MIG 219, Vizianagaram.
R.4. Daniti vasu Deva Rao, S/o Not Known, LIG 339, Babametta, Ring Road, Vizianagaram.
R.8. Ramana Murthy, A.S. S/o Not Known, Retired teacher, MIG-80.APHB, Vudacolony, Cantonment, Vizianagaram.
R.12. D.Satyanarayana s/o Dhananna Venkatesh, c/o Satayanarayna Pan shop, Nallacheruvu, Viziangaram. Res: Gedda veedhi, Dasannapeta, Vizianagaram.
R.15. Bagadi Krishna Rao, S/o Amanna, Uuda coloney, Phage III, Lalithambika Rice traders, back-side of Gurajada public school, Vizinangaram,
R.16. A.Aatakeswara Rao, S/o Suryanarayana, Gayatri Checkens. Opp: Sri Venkateswara Towers, 100 feet Ring Road, Vizinanagaram.

Take Notice that the application by the above is posted to hearing at **10-30 A.M. on: 19-12-2025** before the above said court and it you want to contest the matter your may do so either in person or by a duty instructed pleader and if you fail to show cause matter will be decided in your absence and expert.

Advocate for petitioner
V.S.KUMAR PATNAIK,
Advocate, #20-13-15,
Lankaveedhi, VIZIANAGARAM
Cell No:9440764946